


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

15 శనివారం ఆగస్టు 2026 పేజీలు: 3


## బస్సు డిపో మేనేజర్‌కి కొండూరు సర్పంచ్ వినతి



**మర్రిగూడ-సత్య నిష్ఠ:** మర్రిగూడ మండలం కొండూరు గ్రామ సర్పంచ్ ఆంబోతు సీతారాం నాయక్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బస్సు డిపో మేనేజర్ బి సుజాత కలిసి మా కొండూరు గ్రామానికి ఉదయం పూట బస్ సౌకర్యం లేక విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇబ్రహీంపట్నం నుంచి మర్రిగూడ వెళ్లే బస్సు ఎర్రగండ్లపల్లి నుండి మర్రిగూడ డైరెక్ట్ గా వెళుతుంది ఆ బస్సు మా గ్రామం కొండూరు నుండి ఉదయం సాయంత్రం వచ్చి వెళ్ళే విధంగా ఏర్పాటు చేసి మా గ్రామ ప్రజలకు మరియు స్కూల్ పిల్లలకు సౌకర్యం కల్పించాలని ఇబ్రహీంపట్నం బస్సు డిపో మేనేజర్ కు వినతి ఇవ్వడం జరిగింది.

# స్వతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్, ఎస్పీ నరసింహ



**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**

స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహ తో కలిసి పరిశీలించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించే పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలించారు. వేడుకల కు వచ్చే పౌరులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలు, పౌరులు, అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, ఆర్డిఓ వేణుమాధవ్, డిఇఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణ శుభ పరిణామమే..

- **కానీ పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో?**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి**
- **విగ్రహాల ఆవిష్కరణతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కూడా చూడాలి**
- **బీసీ జెఎసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్ --ఆగస్టు 14( సత్య నిష్ఠ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెక్లెస్ రోడ్‌లో శుక్రవారం సంఘసంస్కర్త మహాత్ముల విగ్రహాలు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఆవిష్కరించడం శుభ పరిణామమే కానీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఫీజు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. మహాత్ములు కలలు కన్నా ఆశయాలు నెరవేరాలంటే వారికి మంచి విద్య, ఉద్యోగాలు ఉండాలని అన్నారు. మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణతో పాటు వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.

# సాంకేతిక విద్యతోనే సువర్ణ భవిష్యత్తు

- **హైదరాబాద్ గర్ల్స్ కాలేజీలో సందడిగా ఫ్రెషర్స్ డే వేడుకలు**
- **చైర్‌పర్సన్ పృథ్వి రమణ**




**కోదాడ - ఆగస్టు 14 (సత్య నిష్ఠ)** విద్యార్థినులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా సృజనాత్మక విద్యను అలవర్చు కోవాలని హైదరాబాద్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ చైర్‌పర్సన్ పృథ్వి రమణ ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్‌నందు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు క్రమ శిక్షణ, శ్రద్ధతో చదువుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాత లు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. నేటి సాంకేతిక యుగానికి అనుగుణంగా సాంకేతిక విద్యను నేర్చుకుని సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. గత ఏడాది ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్షిత, శర్మణిల తల్లిదండ్రులను శాలువ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ, అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ కన్నయ్య, క్యాంపస్ ఇంచార్జ్ రాయుడు, అధ్యాపకులు రవీందర్ నాయక్, వెంకన్న, మాణిక్యం, ఖాసీం, వెంకట్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, దుర్గా ప్రసాద్, బడే సాబ్, రఘు, వల్లి, శాంత, బ్రాహ్మణి, జ్యోత్స్న, అనైన, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి కలిసిన ముంపు గ్రామస్థులు



**విఆర్ పురం-సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా శుక్రవారం అడ్డతీగల మండలం రాజానగరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గారికి చింతరేగుపల్లి గుండుగూడెం ముంపు గ్రామాల నిర్వాసితులు మర్యాదపూర్వకంగా కలిసి కూటమి ప్రభుత్వం ముంపు బాధితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని బాధితుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అధికారులు కూడా పట్టించుకోవడంలేదని ముందు బాధితులను కోరుకున్న చోటే పునర్వాసం కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వం ముఖం చాటేసిందని 12 రోజుల క్రితం గోదావరి రావడం వల్ల 50 ఇండ్లు నీట మునిగాయని కనీసం అధికారులు ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్టుగా వ్యవహరించారని ముంపు బాధితులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ముందు బాధితులు మోర పెట్టుకున్నారు మాజీ ఎమ్మెల్యే నాగులవిల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ముంపు బాధితులకు న్యాయం జరిగేంత వరకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్ట రామారావు వైయస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటం జయరాజు పాల్గొన్నారు

## వార్డ్ మెంబర్స్ ఫోరం మర్రిగూడ మండల అధ్యక్షునిగా లపంగి సాయి కుమార్



**మర్రిగూడ, సత్య నిష్ఠ :** తెలంగాణ వార్డ్ మెంబర్స్ ఫోరం మర్రిగూడెం మండల అధ్యక్షునిగా వెంటీ చందావ్రరం గ్రామానికి చెందిన లపంగి సాయి కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ వార్డ్ మెంబర్స్ ఫోరమ్ నల్గొండ జిల్లా ఇంఛార్జ్ ఎన్.అనంత చారి అధికారికంగా నియామక పత్రాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జ్ అనంత చారి మాట్లాడుతూ ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.మర్రిగూడెం మండలంలో వార్డ్ మెంబర్ల హక్కుల పరిరక్షణకు,వార్డుల అభివృద్ధికి సాయి కుమార్ నిరంతరం కృషి చేయాలని కోరారు.నూతనంగా ఎంపికైన లపంగి సాయి కుమార్‌కు జిల్లా నాయకత్వంతో పాటు స్థానిక నాయకులు,వార్డ్ మెంబర్లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లపంగి సాయి కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, మండలంలో ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో 60 శాతం దళితులకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం

- **మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లకు రుణపడి ఉంటాం**
- **మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**



**కోదాడ – ఆగస్టు 14 సత్య నిష్ట)** కోదాడ పట్టణంలో పేదలకు మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో 60 శాతం ఇళ్లను దళిత కుటుంబాలకే అందజేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంటిపులి వెంకటేష్ లు అన్నారు. 34వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు ఆధ్వర్యంలో శుక్రవారం బాలాజీ నగర్ లో లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. మంత్రి, ఎమ్మెల్యే చొరవతోనే కోదాడలో వందలాది పేద కుటుంబాలకు ఇళ్లు దక్కాయని కొనియాడారు. నిరుపేద దళిత కుటుంబాలకు పెద్దపీట వేసిన మంత్రి ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులకు దళితులు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగూరి గోపి, మాలోతు చైతన్య నాయక్, ఏసు పాదం, జిల్లేపల్లి నాగేశ్వరరావు, వంటి పులి శ్రీనివాస్, కాంపాటి పుల్లయ్య, కుడుముల శ్రీను, ఏర్పుల శ్రావణ్, సిద్దెల రాంబాబు, పగిడిపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బూరుగు అంజయ్య జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి



**నల్లగొండ --ఆగస్టు 14( సత్యనిష్ట)**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ బూరుగు అంజయ్య గారి 24వ వర్థంతి సభ ఈదులూరు గ్రామంలోని బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో కా,, గజ్జి రవి అధ్యక్షతన నిర్వహించగా సీనియర్ కార్యకర్త చింతల అంజయ్య ఎర్రజెండా ఆవిష్కరణ చేయగా కామ్రేడ్ బూరుగు అంజయ్య విగ్రహానికి సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ.ఐ.కే. ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దఅనంతరం జరిగిన సభలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ కామ్రేడ్ బూరుగు అంజన్న ప్రజా జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నవాబు అరాచకాలకూ, గ్రామాలలో పటేల్ దొరలు,పటేల్,పట్వారీ ల దోపిడీ,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ బూరుగు అంజన్న పోరాటం చేశాడని అన్నారు. బంచన్ దొర కాల్మోక్తా అన్న చేతులతోనే బందూకులు పట్టించాడని అన్నారు. 45సం,,రాలు ఈదులూరు గ్రామానికి ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికై ఎనలేని సేవలందించాడని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడని తెలిపారు. చుట్టూ పక్కా గ్రామాలలో భూమి సమస్యలపై రైతు-కూలీలను పోరాటాలవైపు కదిలించాడని అన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో ఎర్రజెండా నేతృత్వంలో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడని అన్నారు. కామ్రేడ్ బూరుగు అంజన్న ఆశయాల సాధనకై ముందుకు తీసుకుపోవాలనే లక్ష్యంతో గ్రామంలో అంజన్న స్మారకార్థం నిర్మించుకున్న విజ్ఞాన కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఏ.ఐ.కే. ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, ఉపాధ్యక్షులు గజ్జి రవి లు మాట్లాడుతూ.. కామ్రేడ్ అంజన్న అందించిన రాజకీయ చైతన్యంతో ప్రజా సమస్యల పరిష్కారంకై ఉద్యమించాలని అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో బీజేపీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై బలమైన పోరాటాలు నిర్మించాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో పాసిస్ట్ పాలనను వేగవంతం చేస్తుందని, ప్రజా వ్యతిరేక చట్టాలతో, ప్రజా,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు దేశంలో పోరాటాలను తీవ్రతరం చేస్తున్నారని వారి పోరాటాలకు బలమైన ప్రజా పునాదిని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ, గద్దపాటి దానయ్య లు బూరుగు అంజయ్య కు నివాళులు అర్పించారు. సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నాయకుడు వేముల శంకర్, బూరుగు సత్తయ్య, రావుల లింగయ్య, సిలువేరు జానయ్య, బి వి చారి,పోలె పవన్, బొంగరాల నర్సింహా, చింతల అంజయ్య, దండేంపల్లి చంద్రయ్య, దేవయ్య,పెరిక శ్రీను, వార్డ్ నెంబర్లు దండేంపల్లి శ్రీను, మురహరి చెట్టి మోహన్, గజ్జి మల్లయ్య, శారదమ్మ, బండ మాధవ రెడ్డి, పున్నా అంజయ్య,సంకటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు పుస్తకాలను విరాళంగా ఇచ్చిన ఎఫ్సీఐ ఏజిఎం

**నల్లగొండ --ఆగస్టు 14( సత్య నిష్ఠ ):** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ రాఘవేంద్ర సింగ్ శుక్రవారం నల్గొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి, పాఠకులకు అవసరమైన పుస్తకాలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రశంసించడమే కాకుండా, భవిష్యత్తులోనూ పాఠకులకు అవసరమైన పుస్తకాలను సమకూర్చడంలో తనవంతు సహకారాన్ని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి గారు బి. బాలమ్మ ఆయనను శాలువాతో సత్కరించారు.



# తెలంగాణ మోడల్ స్కూల్ కరివిరాలలో క్రీడా పోటీలు ప్రారంభం



కోదాడ – ఆగస్టు 14 (సత్యనిష్ఠ) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను నడిగూడెం మండల సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తేజస్విని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సాయిశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా బాల, బాలికలకు ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, టెన్నిస్ తదితర క్రీడలతో పాటు జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, పరుగు పందేలు, హైజంప్, లాంగ్‌జంప్ వంటి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం తో పాటు క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయస్ఫూర్తి, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి క్రీడా వాతావరణాన్ని కల్పిస్తూ, ప్రతి భావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పాఠశాల తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని ప్రిన్సిపాల్ ఎం. సాయిశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేశారు.

# విద్యార్థిని, విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం



కోదాడ – ఆగస్టు 14 (సత్యనిష్ఠ), 2026-27 విద్యా సంవత్స రానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధ్వర్యంలో నీట్ లాంగ్ టర్మ్ శిక్షణ ఇస్తున్నందున అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసు కోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారిని (డిసిఓ) సిహెచ్ పద్మ కోరారు. హైదరాబాదులోని, టీజీఎస్ డబ్ల్యు ఆర్ఎస్ ఫౌండేషన్ సి ఓ ఈ, చిలుకూరు లో బాలుర కు 100 మందికి, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సిఓఈ లో బాలికలు 100 మందికి నీట్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 2025-26 సంవత్సరంలో బైపిసి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 22 లోపు వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు లు చేసు కునేందుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వెబ్ సైట్ లో దరఖాస్తు లను నింపాలని అనంతరం అన్ని ధ్రువ పత్రాలను జత పరిచి దరఖాస్తులను డిసిఓ లకు నిర్దేశించిన సమయంలో అందజేయాలని కోరారు. సొసైటీ వెబ్సైట్లో దరఖాస్తు లను పొందవచ్చు అన్నారు.


# వైభవంగా దేవతామూర్తుల నగర సంకీర్తనోత్సవం



కోదాడ – ఆగస్టు 14 సత్యనిష్ఠ), పవిత్ర శ్రావణ మాస ఆరంభాన్ని పురస్కరించుకుని శుక్రవారం కోదాడ పట్టణంలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం నుంచి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలతో భక్తులు పెద్ద ఎత్తున నగర సంకీర్తన చేపట్టారు. పట్టణం లోని ప్రధాన రహదారి గుండా మంగళ వాయిద్యాలు, భజన కీర్తనల నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆలయం లో అమ్మ వార్లకు మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో ఒడి బియ్యం పోసి, చీర సారెలతో పాటు పూలు, పండ్లను నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహించారు. శ్రావణ మాస మొదటి రోజు కావడంతో ఆలయం భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి



నల్లవాడ-ఆగస్టు 14 ( సత్య నిష్ఠ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మండల స్థాయిలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణకు మండల స్థాయి ప్రజావాణి సెక్షన్ ఇంచార్జ్ మరియు ప్రజావాణి ఆపరేటర్లకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణకు నోడల్ అధికారిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉంటారని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు విధిగా సమయపాలన పాటిస్తూ హాజరుకావాలని తెలిపారు. ప్రజావాణి నిర్వాణకు అవసరమైన కంప్యూటర్ స్కానర్ ఇంటర్నెట్, త్రాగునీరు మరుగుదొడ్లు వికలాంగులకు వీల్ చైర్లు మొదలైన ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో దరఖాస్తుదారునికి తప్పకుండా ప్రజావాణి వెబ్ పోర్టల్ లో దరఖాస్తు నమోదు చేసి రసీదు ఇవ్వాలన్నారు. ప్రజావాణి నిర్వహణలో సమయపాలన పాటించని మండల స్థాయి అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శిక్షణలో ఈడీఎం దుర్గారావు ప్రజావాణి దరఖాస్తులు వెబ్ పోర్టల్లో నమోదు చేసే విధానం వివిధ శాఖలకు ప్రజావాణి దరఖాస్తులను ట్రాన్స్ఫర్ చేసే విధానాన్ని మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను పూర్తిగా వివరించారు. ఈ శిక్షణలో ప్రజావాణి ఇంచార్జ్ ఉషా నాయక్ తో పాటు జిల్లా పరిషత్ సూపరిండెంట్ శ్రీనివాస్ చారి జిల్లా ప్రజా పరిషత్ ప్రజావాణి సెక్షన్ ఇంచార్జ్ ఎండి గులాం రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలోని అద్దంకి దయాకర్‌కు ఉన్నత విద్యావకాశం

సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)



అమెరికాలోని ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ కెన్నెడీ స్కూల్‌లో అభ్యసించేందుకు తెలంగాణ ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు డాక్టర్ అద్దంకి దయాకర్‌కు అరుదైన అవకాశం లభించింది. అధ్యాపకుడు ప్రొఫెసర్ మార్షల్ గ్యాంజ్ నేతృత్వంలో హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లోని 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్' విభాగం, 'ఫ్యాకల్టీ ఆఫ్ పబ్లిక్ నేరేటివ్' ఆధ్వర్యంలో నిర్వహించే 'లీడర్‌షిప్, స్టోరీటెల్లింగ్ అండ్ యాక్షన్' అంశాలపై ఆగస్ట్ 31 నుండి డిసెంబర్ 18, 2026 వరకు ఆయన ఈ కోర్సులో అధ్యయనం చేయనున్నారు. ఆగస్ట్ 31వ తేదీ నుండి వివిధ దేశాల నాయకులు విభిన్న రంగాల్లో నాయకత్వ సవాళ్లను విశ్లేషిస్తారు. ప్రధాన అధ్యయాంశాలు,ఐప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి, వివిధ దృక్పథాలతో వచ్చేవారితో నాయకత్వ సవాళ్లపై చర్చించడం. పబ్లిక్ పాలసీ గురించి నాయకులు ఎదుర్కొనే సమస్యలపై భిన్న కోణాల నుండి విశాల దృక్పథంతో చర్చించడం. బలమైన నాయకత్వం కావాలంటే తీసుకోవాల్సిన చర్యలపై తరగతి గదిలో విశ్లేషణ చేయడం. తదితర కీలక అంశాలపై ఆయన ఇక్కడ విశేషమైన అధ్యయనం చేయనున్నారు. డాక్టర్ అద్దంకి దయాకర్ విద్యా నేపథ్యం, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి కామర్స్ విభాగంలో డాక్టరేట్ పొందారు. ఉస్మానియా యూనివర్సిటీలోనే మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్, మాస్టర్స్ ఇన్ కామర్స్ , మరియు బ్యాచిలర్ ఆఫ్ లా పూర్తి చేశారు. రాజకీయ ప్రస్థానం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీ-జేఏసీ లో క్రియాశీలకంగా పనిచేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్య నాయకుడిగా సేవలందించారు. ప్రస్తుతం శాసనమండలి సభ్యులుగా ఎన్నికై, తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ విప్‌గా (మంత్రి హోదాలో) బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లా నిమ్మికల్ గ్రామానికి చెందిన, ఒక సాధారణ గ్రామీణ కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ అద్దంకి దయాకర్‌కు హార్వర్డ్ యూనివర్సిటీలో ఈ అవకాశం దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మోకాళ్ల నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు

- **యశోద హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సాయి దినేష్**




**నల్లగొండ -ఆగస్టు 14 ( సత్య నిష్ఠ)**

వయసు పెరిగే కొద్దీ వచ్చే మోకాళ్ల నొప్పిని చాలా మంది సహజమని భావించి నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ ఇది కేవలం వయసు సమస్య కాదని, క్రమంగా వ్యక్తి స్వేచ్ఛను హరించే 'మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్' అని యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. సాయి దినేష్ తాటికొండ తెలిపారు. 40 ఏళ్లు దాటిన వారిలో ఈ సమస్య నేడు సర్వసాధారణంగా మారిందని ఆయన అన్నారు. దీన్ని కేవలం నొప్పిగా చూడ కుండా జీవన నాణ్యతను దెబ్బతీసే వ్యాధిగా గుర్తించాలని సూచించారు. మొదట్లో మెట్లు ఎక్కడంలో ఇబ్బంది, కొద్ది దూరం నడవడమే కష్టంగా అనిపించడం, కుర్చీలోంచి లేవడానికి ఇబ్బంది వంటి చిన్న సంకేతాలతో ఈ వ్యాధి ప్రారంభమవుతుందని వివరించా రు. తర్వాతి దశలో నేలపై కూర్చోవడం, గుడికి వెళ్లడం, షాపింగ్ చేయడం, ప్రయాణాలు చేయడం వంటి రోజువారీ పనులు కూడా భారంగా మారతాయని పేర్కొన్నారు. చివరికి ఇతరుల సహాయం లేకుండా కదలలేని పరిస్థితి వస్తుందని, అందుకే ప్రారంభ దశలోనే వైద్యుడిని సంప్రదించడంఉత్తమమని సూచించారు. చాలా మంది "నాకు వయసు పైబడు తోంది కాబట్టి నొప్పి రావడం సహజం" అని అనుకుని వైద్య సహాయం కోసం ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆస్టియో ఆర్థరైటిస్ వచ్చి ందని తెలిసిన వెంటనే భయపడాల్సిన అవసరం లేదని డా. దినేష్ భరోసా ఇచ్చారు. తొలి దశల్లో సరైన జాగ్రత్తలతో దీన్ని సమర్థంగా నియంత్రించవచ్చని చెప్పారు. బరువు నిర్వహణ, క్రమం తప్పకుండా వ్యాయామం, ఫిజియోథె రపీ, అవసరమైన మందులు జీవనశైలి మార్పుల ద్వారా నొప్పిని తగ్గించి మోకాలి పనితీరును కాపాడుకోవచ్చని వివరించారు. తీవ్రమైన నొప్పి ఉన్న ప్రతి రోగికి శస్త్రచికిత్స అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో తీవ్ర ఆర్థరైటిస్ ఉన్నవారు చికిత్సను సంవత్సరాల తరబడి వాయిదా వేయడం కూడా ప్రమాదకరమన్నారు. చికిత్స ఎంపిక అనేది రోగి వయసు, జీవనశైలి ఆర్థరైటిస్ తీవ్రతపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కొంతమందికి సంప్రదాయ చికిత్సలు సరిపోతాయని, మరికొందరికి ఇంజెక్షన్లు అవసరమవుతా యని చెప్పారు. ఆర్థరైటిస్ తీవ్రంగా ఉండి, నొప్పి రోజువారీ జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంటే మోకాలి మార్పిడి గురించి ఆలోచించా లని సూచించారు. ఆధునిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స లక్ష్యం కేవలం ఎక్స్-రేలో మోకాలిని బాగుచేయడం మాత్రమే కాదని, రోగికి తిరిగి నొప్పి లేని జీవితాన్ని ఇవ్వడమే అసలు ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. నొప్పి లేకుండా నడవడం, మెట్లు ఎక్కగల గడం, కుటుంబంతో కలిసి ప్రయాణిం చడం, రోజువారీ పనుల కోసం ఇతరులపై ఆధారపడకుండా ఉండటం - ఇవే విజయవంతమైన శస్త్రచికిత్స నిజమైన ఫలితాలు" అని డా. దినేష్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ మెడిసిన్, ఆర్థ్రోస్కోపీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ ట్రామా సర్జరీలో ప్రత్యేక నైపుణ్యం ఉన్న డా. దినేష్, ముందస్తు నిర్ధారణ చాలా కీలకమని నొక్కి చెప్పారు. ముగింపుగా ఆయన, "మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ మీ స్వేచ్ఛను హరించాల్సిన అవసరం లేదు. సరైన నిర్ధారణ, సరైన చికిత్స సరైన సమయంతో మనం మళ్లీ స్వేచ్ఛగా కదలవచ్చు" అని ప్రజలకు సందేశం ఇచ్చారు.

## విద్యుత్ ఎస్ఈని కలిసిన విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ



**నల్లగొండ-ఆగస్టు 14 (సత్య నిష్ఠ):** సమస్యల పరిష్కారం కోసం ఎ.శ్రీనివాసులు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ నల్గొండతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, నల్గొండ జిల్లా అధికారులు .ఈ సమావేశంలో వివిధ రకాల ఉద్యోగుల సమస్యల మీద ఎస్ ఈ తో చర్చించడం జరిగింది.దానికి ఎస్ఈ సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ ఈ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు కె. బాబు రావు, ప్రధాన కార్యదర్శి: డి. లోకేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కె. బిక్షపతి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్ఈతో సమావేశమైన బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు

- **సమావేశంలో సమస్యల గురించి ఎస్ఈకు వివరించిన నాయకులు**
- **సానుకూలంగా స్పందించిన విద్యుత్ ఎస్ఈ**



**నల్లగొండ-ఆగస్టు 14 (సత్య నిష్ఠ )** శ్రీ ఎ.శ్రీనివాసులు, సూపరింటెం డింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ నల్గొండ గారితో జరిగిన ముఖాముఖి సమావేశంలో కార్మికుల సమస్యల మీద సబ్ స్టేషన్లలో ఆపరేటర్ల కొరత గురించి ఓ అండ్ ఎం స్టాఫ్ కొరత గురించి ఒక్క లైన్ మెన్ కి ఎక్కువ సర్వీసులు ఉండడం గురించి కొన్ని లైన్మెన్ డిస్ట్రిబ్యూషన్స్ బై ఫర్ కేషన్ గురించి ఓ బి డి మెటీరియల్ కొరత గురించి ఆర్టిజన్స్ ప్రమోషన్ల గురించి ఇంకా వివిధ రకాల ఉద్యోగుల సమస్యల మీద ఎస్ ఈ తో చర్చించడం జరిగింది. దానికి ఎస్ ఈ సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ ఈ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గంజి వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి గిరి , చంద్రశేఖర్, గోపీకృష్ణ, సైదులు, రమణ తదితరులు మధు, రామ్మూర్తి, విశ్వ కుమార్, పాల్గొన్నారు.